నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023
NIRMAL
పేజీలు : 12
PAGES



నిర్మల్ సభా వేదికపై అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

**'అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి.. సౌమ్యుడు,** మంచి మనిషి, నిర్మల్ జిల్లా ప్రగతికి నిరంతరం పరితపించే నాయకుడు. ప్రజాభివృద్ధికి ఎలా తండ్లాడుతాడో నాకు బాగా తెలుసు. ఇవాళ జిల్లా ప్రగతి పథంలో దూసుకుపోతుందంటే ప్రధాన కారణం ఆయనే. మంచినీరు, సాగునీరు ఏ విధంగా తపన పడి తెచ్చుకున్నరో.. నాకంటే మీకే బాగా తెలుసు. అటువంటి ఐకేరెడ్డిని మరోసారి దీవించండి. సభకు వచ్చిన జనాన్ని చూస్తేనే గెలుస్తడని తేలిపోయింది. ఈసారి 80 వేల మెజార్టీ వస్తే కచ్చితంగా జేఎన్‌టీయూ నుంచి ఇంజినీరింగ్ కాలేజీ ఇప్పించే బాధ్యత నాది..' అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నిర్మల్ జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో గల క్రష్కర్ ఏరియాలో నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'లో ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే నిర్మల్ జిల్లా సాధ్యమైందని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామని, నిర్మల్‌కు కాలేజీ వస్తదని, ఎన్నడన్న ఊహించినమా ఆలోచించాలన్నారు.

*- మంచిర్యాల, నవంబర్ 2(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# అల్లోలను దీవించండి..

**జన ప్రవాహాన్ని చూస్తేనే బంపర్ మెజార్టీతో గెలుస్తడని తేలిపోయింది..**

- 80 వేల మెజార్టీ ఇస్తే నిర్మల్ జిల్లాకు ఇంజినీరింగ్ కాలేజీ వస్తది..
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కాకపోతే నిర్మల్ జిల్లా సాధ్యం అయ్యేదా..
- కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉన్నరు..
- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలు చేసినందుకు చేతులెత్తి మొక్కుతున్నరు..
- మారుమూల నాలుగు జిల్లాలకు నాలుగు మెడికల్ కాలేజీలు వచ్చినయ్..
- 'మావ నాటే.. మావ రాజ్'ను నిజం చేసింది బీఆర్ఎస్సే..
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి..
- నిర్మల్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యమంత్రి కేసీఆర్

.. వివరాలు 2లో ఫొటోలు : 4-5,8లో



నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభా వేదికపై అభివాదం చేస్తున్న మంత్రి అల్లోల

నిర్మల్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన ప్రజలు

